కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
శనివారం 10, జూన్ 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



## దేశానికే ఆదర్శంగా తెలంగాణ

# సంక్షేమ పథకాలు

## ఎమ్మెల్సీ తాతా మధుసూదన్..

ఖమ్మం రూరల్, కెరటం న్యూస్

దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్ర సంక్షేమ పథకాలు వర్ధిల్లుతున్నాయని శాసనమండలి సభ్యులు, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా గురువారం పాలేరు నియోజకవర్గం లో నిర్వహించిన తెలంగాణ సంక్షేమ సంబరాలకు ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి తో కలిసి పాల్గొన్న ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాత మధుసూదన్ ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా పాలేరు నియోజకవర్గం లో ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డితో కలిసి తాతా మధుసూదన్ అర్హులైన లబ్ధి దారులకు గొర్రెలను, కళ్యాణలక్ష్మీ–షాదీముబారక్ చెక్కులను, జీఓ.58,59 ఇండ్ల స్థలాల పట్టాలు, బీసీ బంధు–కుల వృత్తులకు చేయూత యూనిట్లను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో లబ్ధిదారులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ:. ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో తెలంగాణ రాష్ట్రంలో సృష్టించిన సంపదను రాష్ట్ర ప్రజలందరికీ పంపిణీ చేయాలనే లక్ష్యంతో వందలాది సంక్షేమ పథకాలు రూపొందించి, ముఖ్యమంత్రి కెసిఆర్ గారు సాధ్యంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు అభివృద్ధి కల్పిస్తూ దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు చేస్తుందని లబ్ధిదారులకు తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి తెలంగాణ రాష్ట్ర ప్రగతికి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి సారాధ్యమే



శిరోధాయమని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ గారు స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో మరింత అభివృద్ధి సంక్షేమం దేశానికి దిక్సూచిగా అందాలంటే ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని పాలేరు నియోజకవర్గ ప్రజలను ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ గారు కోరారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేయని వారు ప్రస్తుతం అధికారంలో ఉండి దేశ సంపదను ప్రైవేటీకరణ చేసే వ్యక్తులు తెలంగాణ రాష్ట్రాన్ని తిరిగి అంధకారంలో నెట్టి వేసేందుకు కుట్రలు పొందుతున్నారని, తెలంగాణ బిడ్డలంగా పాలేరు నియోజకవర్గ ప్రజలంతా చైతన్యవంతులుగా ఆలోచించి పాలేరు నియోజకవర్గ అభివృద్ధికి వందలాది కోట్ల రూపాయలను మంజూరు చేస్తూ సహకరిస్తున్న కేసీఆర్ గారికి అఖండ విజయాన్ని అందించాలని తెలియజేశారు. నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, అధికారులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# మాది ప్రజాబలం




- లక్షమందితో కొత్తగూడెం సభ
- ప్రజాసమస్యలపై రాజీలేని పోరాటాలు కమ్యూనిస్టులకే సాధ్యం
- దేశానికి బీజేపీ ప్రమాదం సందేశాన్ని కోటి మందికి వినిపించాం
- 3 వేల గ్రామాలకు నేరుగా వెళ్లి సమావేశాలు, సభలు పెట్టాం..
- ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని ఓడించడంలో విజయం సాధించాం..
- ఖమ్మం మీడియా సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

4వ పేజీలో..



## నిరుపేదల అభ్యున్నతికి అనేక

# సంక్షేమ కార్యక్రమాలు

- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం, జూన్ 09–కెరటం న్యూస్:

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి గతంలో ఎన్నడూ లేని విధంగా పేద నిరుపేదల అభ్యున్నతికి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు రూపకల్పన చేసి అమలు చేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా తెలంగాణ సంక్షేమ సంబురాల్లో భాగంగా ఖమ్మం నగరం దోరేపల్లి ఫంక్షన్ హాల్లో శుక్రవారం లబ్దిదారులతో ఏర్పాటు చేసిన సమావేశానికి మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమంలో మంత్రి ప్రభుత్వ ఉత్వర్వునెం. 58, 59 క్రింద రఘునాధపాలెం మండలం 2, నగరపాలక సంస్థ పరిధి 28,30, 31, 32, 34, 46, 48 డివిజన్‌లకు చెందిన లబ్దిదారులకు 148 పట్టాలు, ఆసరా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అర్హులైన పేదలందరికి ఇళ్ళు, ఇండ్ల స్థలాల పట్టాలను అందించడం జరిగిందన్నారు. 2 వేల మందికి డబుల్ బెడ్‌రూం ఇళ్లు అందించడం జరిగిందన్నారు. గతంలో ప్రభత్వస్థలాల్లో నివాసం ఏర్పర్చుకొని పట్టాలు లేని పరిస్థితి ఉండేదని, స్థానిక కార్పోరేటర్లు, నగర మేయర్ సమన్వయంతో వాటికి కూడా పట్టాలు అందించడం జరిగిందన్నారు. దశాబ్ధి ఉత్సవాలు పూర్తయిన వెంటనే స్వంత స్థలం కలిగిన వారికి స్వంత ఇళ్లు నిర్మించుకునేందుకు 3 లక్షల రూపాయలను అందించే ప్రక్రియను త్వరలోనే రూపకల్పన చేయడం జరుగుతుందన్నారు. ఖమ్మం నియోజకవర్గంలో మరో 11 వందల మంది దళిత కుటుంబాలకు దళితబందు లబ్ధి చేకూర్చడం జరుగుతుందని మంత్రి తెలిపారు. రజకులు ఇస్త్రీ షాపులకు, నాయి బ్రాహ్మణులకు సెలూన్‌లకు 250 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్తును అందించడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కుల చేతి వృత్తులపై జీవనం సాగిస్తున్న వారికి ప్రభుత్వం రూ. 1 లక్ష ఆర్ధిక సహాయం అందించడం హర్షించదగ్గ విషయమన్నారు. 1001 గురుకుల పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. బి.సి గురుకులాల్లో ఒక విద్యార్థిపై రూ. 1 లక్ష 25 వేలు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. విపత్కర పరిస్థితుల్లో కూడా పేదల సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు రూ. 100.90 కోట్లు కళ్యాణలక్ష్మీ/షాదిముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి ఆర్థిక సహకారం నిరంతరాయంగా కొనసాగించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రతి పేదవాడు, సామాన్యుడు ఆర్ధిక పరిపుష్టి సాధించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని, వారి అభివృద్ధి పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులకు చిత్తశుద్ది ఉందని, అందుకే ప్రజా సంక్షేమం కోసం కోట్లాది రూపాయలు వారికోసం ఖర్చు చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఇంతకు ముందు 200లు, ఉన్న వృద్దాప్య పింఛన్‌ను 2016కు పెంచిన ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులకే దక్కుతుందన్నారు. గొల్ల, కురుమలు ఆర్ధిక పరిపుష్టి సాధించే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం గొర్రెల యూనిట్ల పంపిణీకి శ్రీకారం చుట్టిందని రెండవ విడతలో రూ. 6,085 కోట్లతో 3.38 లక్షల మంది లబ్ధిదారులకు గొర్రెలను పంపినీ చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ప్రభుత్వం అందించిన గొర్రెల పంపిణీ పథకంతో గొల్ల కురుమలు రూ. 8 వేల కోట్ల సంపద అర్జించారని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ జి.ఓ 58, 59 పథకం క్రింద ఎలాంటి ఆదెరువు లేని నిరుపదలు ప్రభుత్వ స్థలాల్లో నిర్మించుకున్న వారికి ప్రభుత్వ వారి ఇంటి పై వారికి పూర్తి హక్కు కల్పించాలనే సంకల్పంతో ఖమ్మం నగరంలో ఇప్పటి వరకు 2 వేల 500 మంది పేదలకు పైగా పెద్ద ఎత్తున పట్టాలను అందించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, పశుసంవర్ధక శాఖ జెడి. వేణు మనోహర్, బి.సి వెల్ఫేర్ అధికారి జ్యోతి, కార్పోరేటర్‌లు పగడాల నాగరాజు, శ్రీ విద్యా, కర్నాటి కృష్ణ, రాంమోహన్‌రావు, శ్రీకాంత్, శ్రీదేవి, వెంకటేశ్వర్లు, జ్యోతి రెడ్డి, హుస్సేన్, శ్రీనివాస్, లక్ష్మి, గోవిందమ్మా, ఉమారాణి, కమల, రోజలిన, విజయనిర్మల, సరస్వతి, వైశ్నవి, రోషిని, కరుణ, రమ, లక్ష్మి పాల్గొన్నారు.

# ఒకే ఒక్క సుపరిపాలకుడు కేసీఆర్

**విప్లవాత్మకమైన పథకాలతో అబ్బురపరిచే ప్రగతి**

**అద్భుత పథకాలు - మిరాకిల్ పాలన**

**యావత్ దేశం చూపు తెలంగాణా వైపే**

**రానున్న ఎన్నికల్లో 10కి 10 సాధిస్తాం**

**కేసీఆర్ మూడోసారి సీఎం కావడం ఖాయం**

**మరింత అభివృద్ధి కి కేసీఆర్ కు బాసటగా ఉందాం**

**బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు**

ఖమ్మం, జూన్ 09, కెరటం న్యూస్



సీఎం కేసీఆర్ నంవరిపాలనకు పదేండ్ల తెలంగాణా ప్రగతే తార్కాణమని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. తెలం గాణా దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం జరగనున్న సు ఎరిఎాలనా దినోత్సవం సందర్భంగా ఎంపీ నామ శుక్రవారం ఇక్కడ పత్రికలకు ప్రకటన విడుదల చేశారు. సంక్షేమ పథకాల రూపకల్పన –, అమలులో తెలంగాణా రాష్ట్రం దేశానికే రోల్ మాడల్ గా నిలిచిందన్నారు. కేంద్రం తెలంగాణా పథకాలను కాపీ కొట్టిందని అన్నారు. అభివృద్ధి లో దూసుకుపోతున్న తెలంగాణను చూసి పక్క రాష్ట్రాలు సైతం ఆశ్చర్యపోయి తెలంగాణా తరహా అభివృద్ధిని కోరుకుంటూ కేసీఆర్ నాయకత్వం వైపే చూస్తున్నాయని అన్నారు. పరిపాలనలో విప్లవాత్మమైన సంస్కరణలతో రోజుకో కొత్త పథకంతో ప్రజల అభిమానాన్ని చూర గొంటున్నారని అన్నారు. సంక్షేమంలో కేసీఆర్ బడుగు, బలహీన వర్గాలకు పెద్ద పీట వేస్తూ అభివృద్ధి ఫలాలు అందరికీ పంచుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రం ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు పేదల సంక్షేమానికి రూ.2.29లక్షల కోట్లకు పైగా నిధులను ఖర్చు చేయడం ఒక చరిత్ర అని అన్నారు.అన్న దాతల సంక్షేమానికి అగ్ర తాంబూలం ఇచ్చిన రైతుల పక్షపాతి కేసీఆర్ అన్నారు. రైతు బంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్ రైతు వేదికలు వంటి రైతు పథకాలు ప్రపంచంలోనే ఎక్కడా అమలు కావడం లేదన్నారు. రైతు బంధు తో కేసీఆర్ చరిత్ర సృష్టించారని కొనియాడారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 65 లక్షల మంది రైతుల ఖాతాల్లో 65, 192 కోట్లను జమ చేయడం అద్భుతమని అన్నారు. ఇంతటి మిరాకిల్ ఎక్కడా లేదని ఎంపీ నామ స్పష్టం చేశారు. వృద్ధులు, అనాథాలు, మహిళలు, వికలాంగులు, చేతి కుల వృత్తి దారులు, బడుగు, బలహీన వర్గాలు, ఆసరా పెన్షన్లు, కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్, రైతు పథకాలు, గురుకుల విద్యాలయాలు, గొర్రెలు, బర్రెల పంపిణీ, దళిత బంధు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, తదితర విప్లవాత్మక పథకాలతో తెలంగాణా వెలుగొందు తున్నదని అన్నారు. తెలంగాణా ఆచరిస్తుంటే దేశం అనుసరిస్తుందని అన్నారు. కెసిఆర్ దార్శనికత్వంలో తెలంగాణా అభివృద్ధి బాటలో పరుగులు తీస్తుందని చెప్పారు. దేశానికి ప్రత్యామ్నాయం బీఆర్ఎస్ మాత్రమేనని , రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని, కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావడమూ తథ్యమని నామ నాగేశ్వరరావు చెప్పారు. రానున్న ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10 కి 10 స్థానాలు బీఆర్ఎస్ పార్టీ కైవశం చేసుకుని సత్తా చాటుతుందని అన్నారు. 9 ఏండ్లలో జరిగిన అభివృద్ధికే ప్రజలు పట్టం కడతారని అన్నారు. దశాబ్దాల పాటు రాష్ట్రాన్ని పాలించి, ప్రజల్ని కష్టాల పాలు చేసిన పార్టీలు ఎం చేశాయో ప్రజలకు తెలుసని అన్నారు.75 ఏళ్లలో జరగని అభివృద్ధిని కేవలం 9 ఏండ్లలోనే చేసి, చూపించిన ఘనత ఒకే ఒక్కడు కేసీఆర్ కే దక్కుతుందని నామ అన్నారు. యావత్ దేశం తెలంగాణా వైపే చూస్తోందని, పండుగ వాతావరణంలో జరుగుతున్న దశాబ్ది ఉత్సవాల నేపథ్యంలో కేసీఆర్ కు కొండంత అండగా..మద్దతుగా ఉండి, మళ్లీ గెలిపించుకొని, మరింత అభివృద్ధి కి చేయూతనిద్దామని నామ నాగేశ్వరరావు ప్రజలకు పిలుపునిచ్చారు.

# నేను రైతు బిడ్డను.. రైతు పక్షమే..

- ఆయిల్ ఫామ్ రైతులకు ఎంపీ నామ భరోసా
- సమస్యలపై కేంద్రంతో చర్చిస్తా
- హైదరాబాద్ లో ఎంపీ నామ నాగేశ్వరరావు ను కలసి, ఆయిల్ ఫామ్ రైతుల సమస్యలపై చర్చించి, లేఖ అందజేసిన తెలంగాణా ఆయిల్ ఫామ్ ఫార్మర్స్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు



హైదరాబాద్/ఖమ్మం, కెరటం న్యూస్

గిట్టుబాటు ధరకు సంబంధించి తెలంగాణా ఆయిల్ ఫామ్ రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసికెళ్ళి పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఆయిల్ ఫామ్ రైతు ప్రతినిధులకు భరోసా ఇచ్చారు. తెలంగాణా ఆయిల్ ఫామ్ రైతుల పక్షాన తెలంగాణా ఆయిల్ ఫామ్ ఫార్మర్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు ఆలపాటి రామచంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆయిల్ ఫామ్ రైతు ప్రతినిధులు హైదరాబాద్ లో ఎంపీ నామ నాగేశ్వరరావు ను కలసి, ఆయిల్ ఫామ్ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి, ఓ లేఖ అందజేశారు.వారు ఎదుర్కొంటున్న సమస్యలను సావదానంగా విన్న ఎంపీ వాటి పరిష్కారానికి ఇప్పటికే పలు విడతలుగా కేంద్రం దృష్టికి తీసికెళ్లడం జరిగిందని అన్నారు. మళ్లీ కేంద్రం తో మాట్లాడతానని చెప్పారు. ఉత్పత్తి వ్యయం ఇబ్బడి ముబ్బడిగా పెరిగి, గిట్టుబాటు ధర పడిపోవడంతో ఆయిల్ ఫామ్ రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని రైతు ప్రతినిధులు ఈ సందర్భంగా ఎంపీ నామ దృష్టికి తీసికెళ్లారు. అయితే తెలంగాణా ప్రభుత్వం రాష్ట్ర రైతులను ఆయిల్ ఫామ్ సాగు చేసేందుకు మంచి ప్రోత్సాహాన్నందిస్తూ రైతులకు మద్దతుగా నిలిచినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

ఇదే సందర్భంలో ఆయిల్ పామ్ , ఇతర నూనె గింజల రైతులను ప్రతికూలంగా ప్రభావితం చేస్తున్న క్రూడ్ పామ్ ఆయిల్ ( సీపీవో ) యొక్క సుంకం రహిత దిగుమతి గురించి నామ దృష్టికి తీసు కొచ్చారు.ఎఫ్ఎఫ్బీ ధర 2022 మే నెలలో టన్నుకు రూ. 23,635/- తగ్గిందన్నారు. సెప్టెంబరు 2022 నాటికి రూ. 13,000/ - కు ధరలు తగ్గిన ఫలితంగా తీవ్రంగా నష్టపోయినట్లు తెలిపారు. 2019-20లో 49 శాతం ఉన్న దిగుమతి సుంకాలు ఏప్రిల్ 2022 నాటికి జీరో చేయ బడ్డాయని, దీనికి తోడు ఎరువుల ధరలు భారీగా పెరగడంతో పాటు ధరలు భారీగా తగ్గినప్పటికీ దేశీయ రైతులను రక్షించడానికి ఎటువంటి దిగుమతి సుంకాలు విధించబడలేదని రైతు ప్రతినిధులు నామకు తెలిపారు. సీపీవో ధర కోసం దిగుమతి సుంకాన్ని కొనసాగించాలన్నారు. రూ. 1,20,000/- ద్వారా ఆయిల్ పామ్ , ఇతర నూనెగింజల పంటల సాగు ఖర్చు కవర్ చేయబడుతుందని చెప్పారుదిగుమతి సుంకాలను నియంత్రించడానికి, దేశీయ రైతులను అనవసరమైన విదేశీ పోటీ నుండి రక్షించడానికి “డైనమిక్ ఇంపోర్ట్ డ్యూటీ మెకానిజం”ను రూపొందిం చేలా కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావాలని నామను కోరారు.

ఆయిల్పామ్ పంటను ప్రవేశపెట్టిన సమయంలో లాభదాయకమైన ధరను అందజేస్తామని కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చి, తర్వాత విస్మరించిందని అన్నారు. దీని వల్ల ఆయిల్ పామ్ రైతులు చాలా నిరాశ చెందుతున్నారని రైతు ప్రతినిధులు నామతో అన్నారు ఈ 32 సంవత్సరాలలో, ధర పడి పోయిన కారణంగా భారత దేశంలోని రైతులు 1,20,000 ఎకరాలకు పైగా ఆయిల్పామ్ తోటలను తొలగించారన్నారు. భారత దేశంలోని రైతులు ఇండో నేషియా, మలేషి యాలోని అటవీ తోటలతో పోటీ పడే పరిస్థితి లేదన్నారు. 2017 సంవత్స రంలో, ఆయిల్పామ్ రైతులు సీఏసీపీ కి ప్రాతినిధ్యం వహించి ఆయిల్పామ్ సాగు ఖర్చుకు సంబంధించి ప్రెష్ ఫ్రూట్ బంచెస్ ( ఎఫ్ఎఫ్ బి ) ప్రతి టన్ను కు 13,000 చెల్లించేలా అంగీకరించిం దన్నారు. కానీ ఇప్పుడు ఎరువులు, ఇతర ఇన్పుట్ ఖర్చులు 100 శాతం పైగా పెరిగాయని, ఎఫ్ఎఫ్ బి యొక్క ప్రతి టన్నుకు ఉత్పత్తి వ్యయం రూ. 19,000 లు దాకా పెరిగిందని చెప్పారు.అయితే కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి ఆచరణీయ ధర సూత్రంలో గింజల విలువను కలిగి ఉండదని, రైతుల వాటాల విషయంలో కూడా ఇబ్బందికర పరిస్థితులు గురించి, నామ దృష్టికి తీసుకొచ్చారు.ఇందుకు సంబంధించి కేంద్రం తీసు కొచ్చిన జీవో వల్ల తెలంగాణ రైతులకు తీవ్ర నష్ట దాయ కమని చెప్పి, తాము కేంద్రం ఇచ్చిన జీవోను వ్యతి రేకించినట్లు చెప్పారు. నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్- ఆయిల్ పామ్ ( ఎన్ ఎంఇఓ - ఓపి) కింద 2021-22 మధ్య కాలంలో ఆమోదించ బడిన ప్రకారం, భారత ప్రభుత్వం ఇప్పుడు ఎఫ్ఎఫ్బి ధరను టన్ను రూ. 13,346 లుగా చేసిందని తెలిపారు. ఈ ధర 01.11. 2022 నుండి 31.10.2023 వరకు అమలులో ఉంటుంద న్నారు.అయితే కేంద్ర ప్రభు త్వంతో ఎంవోయూపై సంతకం చేసిన రాష్ట్రాలకు మాత్రమే ఈ వయ బిలిటీ ధర చెల్లింపు వర్తిస్తుంద వివరించారు.మన రాష్ట్ర ఆయిల్ ఫామ్ రైతులకు నష్టం వాటిల్లుతుండడంతో తెలంగాణా ప్రభుత్వం కేంద్రం తీసుకొచ్చిన ఈ ఫార్ములాను వ్యతిరేకించి, ఎంవోయూ కు అంగీకరించలేదని రైతు ప్రతినిధులు నామకు వివ రించారు. ఎంపీ నామను కలసిన వారిలో రైతు నాయ కులు బండి భాస్కర్ తదిత రులు ఉన్నారు.

# సంక్షేమ దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ వీపీ గౌతమ్

మధిర, కెరటం న్యూస్




మధిర రెడ్డి గార్డెన్ నందు నిర్వహించిన సంక్షేమ దినోత్సవం వేడుకల్లో ఖమ్మం జిల్లా కలెక్టర్ వి పి గౌతం పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధిర నియోజకవర్గంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం కింద 9000 వేల కుటుంబాలు లబ్ధిపొందాయి. ఈ పథకాలు వచ్చిన తర్వాత బాల్య వివాహాలు తగ్గిపోయాయి.ఆసరా పింఛన్ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన తర్వాత లబ్ధిదారుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఖమ్మం జిల్లాలో ఆసరా పెన్షన్లు కింద నలభై కోట్ల రూపాయలను ప్రతినెల ప్రభుత్వం జమ చేస్తుంది.దశాబ్దితవాలలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శుక్రవారం3 కొత్త 3 పథకాలను ప్రారంభించారు. ఇల్లు లేని పేదవారికి ఇంటి స్థలం పట్టాలు కొరకు 2000 మంది లబ్ధిదారులకు అందజేశారు. అందులో మధిర నియోజకవర్గ పరిధిలో ఎర్రుపాలెం మండలంలో లబ్ధిదారులు ఎక్కువగా ఉన్నారు. ఇంటి స్థల లబ్ధిదారులందరకు శుభాకాంక్షలు తెలిపారు. రెండవ పథకం చేతి వృత్తుల వారికి కుమ్మరి వడ్డెర వడ్రంగి నాయి బ్రాహ్మణ రజక లాంటి వృత్తిమీద ఆధారపడే వారు తెలంగాణ ప్రభుత్వం లక్ష రూపాయల సహాయం చేస్తుంది. జూన్ 6 నుండి దరఖాస్తులకు ప్రభుత్వము పోర్టలను అందుబాటులోకి తీసుకొచ్చింది. దీంట్లో అర్హులైన వారు ప్రతి ఒక్కరూ దరఖాస్తు వచ్చాను కలెక్టర్ తెలియజేశారు. మూడవ కార్యక్రమం యాదవులకు, కురుమలకు గొర్రెల పంపిణీ కార్యక్రమం. ఈ కార్యక్రమంలో సాయంత్రం లోపు లబ్ధిదారులకు గొర్రెలు అందుతాయి. ముఖ్యమంత్రి మంచిర్యాలలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు,ప్రతి పేద కుటుంబానికి లబ్ది కోరే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తా ఉన్నది కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అంబటి రమాదేవి , జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, మధిర మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లతా జయకర్, ఎంపీపీ మెండెం లలిత, ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, నియోజకవర్గంలోని పలు మండలాల లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# మాది ప్రజాబలం

## లక్షమందితో కొత్తగూడెం సభ

- ప్రజాసమస్యలపై రాజీలేని పోరాటాలు కమ్యూనిస్టులకే సాధ్యం
- దేశానికి బీజేపీ ప్రమాదం సందేశాన్ని కోటి మందికి వినిపించాం
- 3 వేల గ్రామాలకు నేరుగా వెళ్లి సమావేశాలు ,సభలు పెట్టాం
- ఆర్ ఎస్ ఎస్ భావజాలాన్ని ఓడించడంలో విజయం సాధించాం ..
- రాముడి జన్మస్థలం అయోధ్యలో 6 వార్డ్ లలో సిపిఐ గెలిచింది
- రాముడు గుడి ఉన్న ప్రాంతంలో కూడా సిపిఐ అభ్యర్థి విజయం
- ఖమ్మం మీడియా సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని




ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

మాది ప్రజాబలం.. అందుకే ప్రజాసమస్యలు ఎజండాగా కొత్తగూడెం లో ఈనెల 11 న లక్షమంది తో భారీ ప్రజా గర్జన బహిరంగ సభ ఏర్పాటు చేశామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు . శుక్రవారం ఖమ్మం సిపిఐ జిల్లా కార్యాలయం గిరిప్రసాద్ భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన సభకు ప్రజల సమీకరణ వస్తున్న స్పందన గురించి వివరించారు. దీనిపై ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేశాం ..ప్రజల నుంచి మంచి స్పందన కనిపిస్తుంది. ఉమ్మడి జిల్లా నుంచి ప్రజలు స్వచ్ఛందంగా తరలి వచ్చేందుకు సిద్దపడుతున్నారు. రెడ్ షర్ట్ వాలంటీర్లు , ఎర్ర చీరలు ధరించిన మహిళలు కళాకారుల బృందాలు , ఈ సభకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయని సాంబశివ రావు పేర్కొన్నారు .

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై తమ పార్టీ రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని సాంబశివరావు అన్నారు. కర్ణాటక ఎన్నికల తర్వాత బీజేపీ ఆగడాలకు కళ్లెం పడే రోజులు ఎంతో దూరంలో లేవని స్పష్టమైందని విశ్వాసం వ్యక్తం చేశారు . దేశంలో బీజేపీ ప్రభుత్వం ప్రజాసమస్యలు ఏమి లేనట్లు కేవలం మతం ,ప్రాంతాలను రెచ్చగొట్టి పబ్బం గడుపుకుంటుందని బీజేపీ విధానాలను దుయ్యబట్టారు . బీజేపీ వైఖరి ప్రజలకు అర్థం అయిందని ఇందులో కమ్యూనిస్టులు నిర్వహించిన పాత్ర విస్మరించరాదని అన్నారు. దేశంలో ఉన్న అనేక పబ్లిక్ రంగ సంస్థలను కారుచౌకగా ప్రభుత్వం తన అనుయాయులకు తెగ నమ్ముతుండగా , మరో పక్క రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు , అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలను తీసుకోని వస్తుందని , ఎన్నికల్లో వాగ్దానం చేసిన విధంగా వాటిని రెగ్యూలరైజ్ చేయడంలేదని ధ్వజమెత్తారు . ఇదేనా ప్రజా రంజక పాలనా అంటూ దెప్పి పొడిచారు .

కేంద్రంలోగాని , రాష్ట్రంలోగాని పాలకులు అన్ని వ్యవస్థలను నాశనం చేస్తున్నారని ఇది ప్రజాస్వామ్య బద్ధం కాదని, ప్రజల ఓపికను పరీక్షంచవద్దని హెచ్చరించారు . రాజకీయాల్లో అవినీతి ,అక్రమాలు , మతోన్మాదం , విచ్చిన్న రాజకీయాలు పెంచి పోషిస్తున్న బీజేపీ పాలనకు బుద్ధి చెప్పాలని సాంబశివరావు పిలుపు నిచ్చారు . అందుకే తాము దేశంలో అవినినీతి రహిత పాలనా కోసం డబ్బులేని రాజకీయాల కోసం దామాషా పద్ధతిన ఎన్నికలు జరగాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు . తమ డిమాండ్ న్యాయబద్ధమైనది . తాత్కాలికంగా అది నెరవేరక పోవచ్చు కానీ అంతిమ విజయం మాత్రం నీతి,న్యాయనిదేనని అన్నారు .

రామజన్మ భూమి అయోధ్య మున్సిపాలిటీలో సిపిఐ 6 వార్డ్ లు గెలిచిందని అందులో గుడి ఉన్న వార్డ్ కూడా ఉందని సాంబశివరావు తెలిపారు . రాముడు పేరుతొ రాజకీయాలకు ఇక కాలం చెల్లిందని అన్నారు .

రాష్ట్రంలో సమస్యలు గురించి కమ్యూనిస్టులు స్పందించడంలేదనే వారికీ సమాధానంగా పోడు భూముల విషయంలో , ప్రభుత్వం చెప్పేదానికి చేసేదానికి పొంతనలేదని తప్పు పట్టారు . మొదట 14 లక్షల ఎకరాలు పోడు భూమి సాగులో ఉందని చెప్పిన ప్రభుత్వం ,తర్వాత 11 .50 లక్షల ఎకరాల అని చెప్పి ఇప్పుడు దాని సంఖ్య 4 లక్షలు అంటుందని ప్రభుత్వ విధానంపై అసహనం వ్యక్తం చేశారు . ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా పెట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పథకం విఫలమైందని అన్నారు . ఇప్పుడు ప్రభుత్వం సొంత స్థలం ఉంటె మూడు లక్షలు ఇస్తానని అంటుందని అవి ఏ మూలకు సరిపోవని కనీసం 10 ఇవ్వాలని తమ పార్టీ డిమాండ్ చేస్తుందని అన్నారు . అందరికి గూడు , వైద్యం, విద్య , వృద్దులకు గ్యారంటీ పెన్షన్ పథకం అమలు చేయాలనీ సాంబశివరావు డిమాండ్ చేశారు . మీడియా సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు , సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ , సహాయ కార్యదర్శి దండి సురేష్ , సిపిఐ జిల్లా నాయకులు జమ్ముల జితేందర్ రెడ్డి జానీమియా , కరుణాకర్ లు పాల్గొన్నారు .

# బ్రిడ్జ భూషణ్ చరణ్ సింగ్‌ను వెంటనే శిక్షించాలి

## ప్రజా సంఘాల డిమాండ్

## ఎంపీ దిష్టిబొమ్మ దగ్ధం

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్




సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా అనుబంధ ప్రజా సంఘాలైన అఖిలభారత రైతు కూలీ సంఘం ప్రగతిశీల యువజన సంఘం ప్రగతిశీల మహిళా సంఘం ఐఎఫ్టియు కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈరోజు ఖమ్మం మయూరి సెంటర్లో ఈ దేశానికి కీర్తి ప్రతిష్టలు పథకాలు సాధించినటువంటి మహిళా రెజ్లర్స్ పై లైంగిక వేధింపులకు పాల్పడినటువంటి రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బిజెపి ఎంపీ బ్రిడ్జ భూషణ్ చరణ్ సింగ్ ను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేస్తూ బ్రిడ్జిభూషణ్ చరణ్ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు బజ్జూరి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ గత రెండు నెలలుగా మహిళా రెజ్లర్లు మమ్ములను బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్ చెప్పరాని విధంగా మైనర్ బాలిక అని కూడా చూడకుండా తన గదిలోకి ఒంటరిగా రావాలని పిలిపించుకొని లైంగికంగా వేధించాడని అతని మీద కేసు పెట్టి శిక్షించాలని గత రెండు నెలలుగా పోరాడుతున్న అతనిని కనీసం కేంద్రం ముట్టుకోకపోవడం అప్రజాస్వామిక చర్య అని అన్నారు అంతర్జాతీయ స్థాయిలో మన దేశం తరఫున ఇతర దేశాలపై తమ ప్రాణాలను కూడా లెక్కచేయకుండా పోరాడి గెలిసి దేశ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహిళా రెజ్లర్స్ పై లైంగిక వేధింపులకు పాల్పడినటువంటి ఎంపీని పదవి తొలగించి శిక్షించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు రియో ఒలంపిక్స్ లో కాంస్య పథకాన్ని సాధించిన సాక్షి మాలిక్ నో ప్రధాని మోడీ భారతీయ పుత్రిక అని పొగడ్తలతో ఆకాశానికి ఎత్తి ఆ పు త్రికలకు అవమానం జరిగితే మా క్రిమినల్ ఎంపీ అని అతనిపై 38 కేసులు ఉన్న పట్టించుకోకపోవడం చూస్తే కేంద్రానికి మహిళలపై ఎంత గౌరవం ఉందో ఈ దేశంలో ఉన్న 80 కోట్ల మంది మహిళలు ఆలోచించాలని రాబోయే రోజుల్లో మతోన్మాద బీజేపీ ఆర్ఎస్ఎస్ పాలనలో సాగుతున్న మనుధర్మ పాలన కు వ్యతిరేకంగా ఉద్యమించి కేంద్రానికి బుద్ధి చెప్పాలన్నారు ఇప్పటికైనా కేంద్రం బ్రిడ్జ భూషణ్ చరణ్ సింగం ఎంపీ పదవి నుంచి తొలగించి కఠినంగా శిక్షించి రెజ్లర్స్ కు న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర నాయకులు కోలా లక్ష్మీనారాయణ ప్రగతిశీల మహిళా సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు పరకాల లక్ష్మి ఐఎఫ్టియు ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఎస్.కె శుభాహాన్ నగర కార్యదర్శి పాముల మోహన్ రావు మహంకాళి ఉప్పలయ్య, శ్రీను పి మరియమ్మపాల్గొన్నారు.

# గంజాయి పట్టివేత

కారేపల్లి, కెరటం న్యూస్



శుక్రవారం జి .జనార్ధన్ రెడ్డి ,డిప్యూటి కమిషనర్, ఖమ్మం మరియు జి .గణేష్ అసిస్టెంట్ కమిషనర్ ఎన్ ఫోర్స్ మెంట్ ఖమ్మం ఆడేశాలమేరకు ఎన్ఫోర్స్మెంట్ ఖమ్మం టీం భద్రాచలం స్టేషన్ లోని అంబేద్కర్ సెంటర్ నుండి ఎక్సైజ్ చెక్ పోస్ట్ భద్రాచలం గోదావరి బ్రిడ్జి సమీపమున అనుమానాస్పదంగా ద్విచక్రవాహనం పై ఇద్దరు వ్యక్తులు కనిపించగా అట్టి వాహనమును ఆపుదల చేసి తనిఖీ చేయగా వారి వద్ద ప్లాస్టిక్ బస్తాలో (7 .00) కిలోగ్రాముల ఎండు గంజాయి లభ్యం కాగా మాదక ద్రవ్యాల చట్టం ప్రకారం ఇద్దరిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి వారి వద్ద (7 .800) కిలోగ్రాముల ఎండు గంజాయి తోపాటు రవాణాకు ఉపయోగించిన కే .టి .ఎం స్పోర్ట్స్ బైక్ స్వాదీనం చేసుకుని ఉసిరికా యలపల్లి , సింగరేణి మండలంకు చెందిన ఎల్లబోయిన సురేశ్ మరియు మారుతి వెంకటేష్ లకు తదుపరి చర్యల నిమిత్తం సంబంధిత స్టేషను హౌస్ ఆఫీసర్ భద్రాచలం నందు అప్పజెప్పనైనది . ఇట్టి దాడులతో పి .సామ్యూల్ జాన్ ,సర్కిల్ ఇన్స్పెక్టర్ , షేక్ .ముబషీర్ అహ్మద్, సబ్ –ఇన్స్పెక్టర్, ఎం .ఏ .కరీం ,జి .బాలు హెడ్ కానిస్టేబుల్స్ కే . సుధీర్ , టి .వెంకటేశ్వరులు, వి .హనుమంత రావు, పి .విజయ్ కుమార్ పాల్గోన్నారు

# అభివృద్ధి కార్యక్రమాలకు ఖమ్మం గుమ్మం

ఖమ్మం, కెరటం న్యూస్



తెలంగాణ రాష్ట్రం అంటే సంక్షేమ అభివృద్ధి కార్యాక్రమాలకు గుమ్మం వంటిదని, తెలంగాణ రాష్ట్రం ఆచరిస్తుంది. దేశం అనుసరిస్తుందని, పేద నిరుపేదల అవసరాలు, ఆవశ్యకతను ముందుగానే ఆలోచన చేసి వారి అవసరాలకనుగుణంగా ప్రణాళికబద్ధంగా కార్యక్రమాలను రూపొందించి అన్ని సామాజిక వర్గాలకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఆర్ధిక చేయూత నందిస్తున్నారని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా తెలంగాణ సంక్షేమ సంబురాల్లో మధిర నియోజకవర్గంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజుతో కలిసి వెనుకబడిన తరగతుల కుల, చేతి వృత్తిదారులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆర్ధిక సహాయం రూ.1 లక్ష చెక్కులను 100 మంది లబ్ధిదారులకు కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులనుద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కళ్యాణలక్ష్మీ/షాదిముబారక్ పథకం లబ్ధి 1 లక్షా 116 రూపాయలు ఆర్ధిక చేయూతనందించే కార్యక్రమంతో బాల్యవివాహాలను నిరోధించగలిగామని, తల్లిదండ్రుల్లో ఆలోచన పెరిగిందని, పథకం లబ్ధి చేకూరలంటే అమ్యాయికి 18 సంవత్సరాల వయస్సు నిండిన తరువాతనే పెండ్లి చేయాలని ఆలోచిస్తున్నారని కలెక్టర్ అన్నారు. ఈరోజే 125మంది లబ్ధిదారులకు 12514500 విలువ గల చెక్కులను అందించడం జరుగుతుం దన్నారు. మధిర నియోజకవర్గ పరిధిలో 9 వేల కుటుంబాలకు లబ్ధి చేకూరిందన్నారు. వయోవృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, బోదకాలు వ్యాధి బాధితులకు జిల్లాలో ప్రతి నెలా ఆసరా పింఛన్ల క్రింద 40 కోట్ల రూపాయలను చెల్లించడం జరుగుతుందన్నారు. వెనుకబడిన తరగతులకు రూ.1 లక్ష ఆర్ధిక సహాయం అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలను 21 రోజుల పాటు రూపకల్పన చేసి ప్రతిరోజు ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని 9 సంవత్సరాలు సాధించిన ప్రగతిని ప్రతిభింబించే విధంగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరావు, అసిస్టెంట్ శిక్షణ కలెక్టర్ రాధిక గుప్తా, మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోకలత, కమీషనర్ రమాదేవి, మధిర నియోజక తహశీల్దార్లు, ఎంపి.డి.ఓలు, స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు. ఎం.పి.టి.సిలు, జడ్పీటిసిలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.